

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 23 జనవరి 2026 పేజీలు 8

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశాం

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్





**నల్లగొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి తెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్‌నుండి మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల కు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలకు జిల్లాలో 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, రిజర్వేషన్లు అమలు చేశామని, 70 మంది ఆర్వో లు,68 మంది ఏఆర్వోలను నియమించామని, వివిధ నోడల్ టీములను ఏర్పాటు చేశామని, నోడలధికారుల శిక్షణ, నామినేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ,కౌంటింగ్ సెంటర్లు, సదుపాయాలు కల్పిస్తున్నామని, సీసీ కెమెరాల ఏర్పాటు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టర్ అధికారుల నియామకం ఇప్పటికే పూర్తి చేశామని , శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.బ్యాలెట్ పేపర్ ముద్రణ, పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు ,విద్యుత్తు, మూత్ర శాలను ర్యాంపులు, దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక , అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు .ఎఫ్ఎస్‌టి ,ఎస్ ఎస్ టి ల. టీములకు శిక్షణ తరగతులు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పిఓ, ఓపిఓలకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రా లలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వివరాలను అప్లోడ్ చేయటం, సమస్యాత్మక, అత్యం త సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, వివిధ రకాల కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,చండూర్ ఆర్డీవో శ్రీదేవి,మున్సిపల్‌కమిషనర్లు హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదాల మరణాల నివారణ అందరి లక్ష్యం

**విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణకు అంబాసిడర్స్ గాఉండాలి**

**తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలి**

**ఎస్పీ కె నరసింహా**



(పూర్తి వార్త 8వ పేజీలో)

అరైవ్-ఎలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం, జాతీయ రోడ్డు భద్రత మాసత్స వాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో . పట్టణ పోలీసులు , ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యం లో 2000 వేల మంది విద్యార్థులు, ఆటో, బారీ వాహనాల డ్రైవర్స్, స్థానిక యువత, పౌరులతో కలిసి రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ హాజరై ప్రారంభించారు. స్థానిక 60 ఫీట్ల రోడ్డు నుండి ప్రారంభమై నల్లాల బావిసెంటర్, వాణిజ్య భవన్, శంకర్ విలాస్ సెంటర్, ట్యాంక్ బండ్ చౌరస్తాల మీదుగా ఎవిఎం స్కూల్ వరకు నిర్వహించారు.

# మినీ ట్యాంక్‌బండ్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

## తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** సూర్యాపేట సద్దలచెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రజలందరూ సేదతీరే విధంగా, ఆహ్లాదకరమైన వాతావరణం ప్రతిబింబించే విధంగా అభివృద్ధిచేస్తామని రాష్ట్ర టూరిజం డెవలప్?మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన మినీ ట్యాంక్ బండ్ వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ,సూర్యాపేటను ఒక ప్రత్యేక పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ట్యాంక్ బండ్ సంబంధిత పనులు పూర్తిగా నిలిచిపోయి ఉండటంతో, ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రూ.5 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ అభివృద్ధి పనులను ఆరు నెలల లోపు పూర్తిచేసి, సూర్యాపేట ప్రజలకు మినీ ట్యాంక్ బండ్‌ను ఒక ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా క్యాంటీన్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, విశ్రాంతి ప్రదేశాలు సహా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.అదేవిధంగా, తాను చైర్మన్?గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రత్యేకంగా కోటి రూపాయల అంచనా వ్యయంతో 80 సీట్ల (మిగతా వార్త 2వ పేజీలో)

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతోసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు హైదరాబాద్ నుండి నల్గొండ, సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాల ఎన్నికల అధికారులు/కలెక్టర్లు, అదనపుకలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకుఅవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగాఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూమున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీ పరిధిలో 104 వార్డు లకు గానుమొత్తం 212పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల విషయమై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా నిఘాను ఉంచేందుకు వీలుగా ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ టీంలను నియమిస్తున్నామని అన్నారు. బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో తగిన సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులను నియమించేలా ఇప్పటికే సిబ్బందిని గుర్తించడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు.

## రోడ్డు నిబంధనలపై సర్పంచులు గ్రామాల్లో అవగాహన కల్పించాలి



**కోదాడ, మేజర్ న్యూస్:**రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాలలో సర్పంచులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసులు, రాజ్ మహమ్మద్ లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని కోరారు. రవాణా శాఖ చట్టాలు, ట్రాఫిక్ నిబంధనల పట్ల గ్రామాల్లోని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై యువతను చైతన్యపరచాలన్నారు. గ్రామ సభల ద్వారా రోడ్డు భద్రతపై చర్చించాలని వారు కోరారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడంలో సర్పంచులు చొరవ చూపాలని సూచించారు. రోడ్డు ప్రమాద రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఏసీ బోట్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ బోట్ నిర్మాణ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, నెలలోపు పూర్తిచేసి పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ బోట్?ను ప్రధానంగా బర్త్?డే పార్టీలు, చిన్న ఫంక్షన్లు, చెరువు మధ్యలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. సద్దుల చెరువు పరిసర ప్రాంతంలోని సుమారు 5 ఎకరాల పార్క్ స్థలంలో రూ.15 కోట్లతో ఒక అ అంతర్జాతీయ పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ పార్క్?కు త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని, అవసరమైతే ఇంకా రూ.10 కోట్లు అదనంగా వెచ్చించి అయినా? పార్క్?ను ట్యాంక్ బండ్, ఐలాండ్ పార్క్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.? పిల్లలతో కుటుంబ సమేతంగా వచ్చే వారికి వినోదంగా గడిపేలా ప్లేయింగ్ జోన్, మినీ థియేటర్ వంటి ప్రత్యేక ఆకర్షణలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా సూర్యాపేటను పర్యాటక రంగంలో ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట పర్యాటక అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసినందుకు పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావుకి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ముదిరెడ్డి రమణారెడ్డి, డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్,వెలుగు వెంకన్న, ఫరూక్, దొంతిరెడ్డి సైదిరెడ్డి,, ధర్మానాయక్, పర్యావరణ శాఖ అదికారులు పాల్గొన్నారు.

# జనవరి 24 చలో కోదాడకు తరలిరావాలి

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపు

### మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధిస్తాం

**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ నియోజకవర్గంలోదళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా సామాన్య ప్రజానీకాన్ని బెదిరింపులకు, వేధింపులకు గురిచేస్తున్నకోదాడ పాలకుల వైఖరికి నిరసనగా హద్దులు మీరి ప్రవర్తిస్తున్న పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా,అమాయక దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్?లో ప్రాణాలు కోల్పోయిన ఘటనకు న్యాయం కావాలని, పోలీసుల వైఖరిని, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, అధికారఅహంకారాన్ని, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించేందుకే జనవరి 24న చలో కోదాడ కార్యక్రమానికి బారాస శ్రేణులు దళితులు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఇది అల్లర్ల కోసం కాదు, హింస కోసం కాదు,శాంతియుతంగా నిరసన తెలిపేకార్యక్రమం మాత్రమే నని అన్నారు.ఈ కార్యక్రమాన్ని అణిచివేయాలనే దురుద్దేశంతోరాత్రికి రాత్రే ప్రశ్నించే గొంతులను నొక్కేయాలనే ఉద్దేశంతో కోదాడలోసెక్షన్ 30 విధించడంమానవ హక్కుల ను కాలరాయడమని అన్నారు.మీరు ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎన్ని సెక్షన్లు విధించినా, ఎన్ని బెదిరింపులు చేసినా,జనవరి 24న చలో కోదాడ కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూనిర్వహించి తీరుతాం అని అన్నారు.



**మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధిస్తాం...**

కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో త్వరలో జరగనున్న ఎన్నికల్లో బారాస అభ్యర్థులు విజయం సాధించి మున్సిపాలిటీ గులాబీ జెండాను ఎగరవేస్తామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో తొమ్మిదో వార్డులో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె నయుం, సీనియర్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్-ఎలైవ్ రోడ్డు భద్రత పై అవగాహన

### జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి పట్టణ కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ ఎలైవ్,జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా అరైవ్-ఎలైవ్ రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగారం సీఐ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు బైకులు ఇవ్వొద్దన్నారు,ఒకవేళ మైనర్ బైక్ నడిపి ప్రమాదం చేస్తే తల్లిదండ్రులు కూడా శిక్షకు అర్హులన్నారు.మనం చేసే తప్పిదం వల్ల ఎదుటివారు బలయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థులు మీ తల్లిదండ్రులకి,మీ బంధువులకి మద్యం సేవించి వాహనం నడపరాదని అవగాహన కల్పించాలన్నారు,ఆ యొక్క బాధ్యత విద్యార్థుల పైన ఉందని అన్నారు.విద్యార్థులు మంచిగా చదువుకోని తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ముందు మీరు బైక్ లకు, మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని మనం కాపాడితే మనల్ని ధర్మం కాపాడుతుందన్న విధంగా విద్యో రక్షతి రక్షితః అంటే చదువుని మనం కాపాడితే చదువు మనల్ని కాపాడి ఉన్నత శిఖరాలకు చేరుతుందని అన్నారు. మున్ముందు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చట్టాలు వస్తాయని తెలిపారు.సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర పోలీస్ శాఖ డిజిపి అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించారని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు,వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. వాహన దారుల నిర్లక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నవి అని తెలిపారు.ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు.ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పక ధరించాలి,కారు, పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి,మద్యం తాగి వాహనాలు నడపవద్దు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు,తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు,వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి లైసెన్స్ కలిగి ఉండాలి అని కోరారు.తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్



హరిప్రసాద్,తుంగతుర్తి సీఐ, ఎస్సై లు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో అరైవ్-ఎలైవ్ రోడ్డు భద్రత పై అవగాహన

## పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, డీఎస్పి రాజశేఖర్ రాజు




**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో గురువారం డీఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో అరైవ్ ఎలైవ్, జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,డిఎస్ పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు బైకులు ఇవ్వొద్దన్నారు,ఒకవేళ మైనర్ బైక్ నడిపి ప్రమాదం చేస్తే తల్లిదండ్రులు కూడా శిక్షకు అర్హులన్నారు.మనం చేసే తప్పిదం వల్ల ఎదుట వారు బలయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థులు మీ తల్లిదండ్రులకి,మీ బంధువులకి మద్యం సేవించి వాహనం నడపరాదని అవగాహన కల్పించాలన్నారు,ఆ యొక్క బాధ్యత విద్యార్థుల పైన ఉందని అన్నారు.విద్యార్థులు మంచిగా చదువుకోని తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ముందు మీరు బైక్ లకు, మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని మనం కాపాడితే మనల్ని ధర్మం కాపాడుతుందన్న విధంగా విద్యో రక్షతి రక్షితః అంటే చదువుని మనం కాపాడితే చదువు మనల్ని కాపాడి ఉన్నత శిఖరాలకు చేరుతుందని అన్నారు. ముమ్ముందు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చట్టాలు వస్తాయని తెలిపారు.సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర పోలీస్ శాఖ డిజిపి అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించారని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు,వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. వాహన దారుల నిర్లక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నవి అని తెలిపారు.ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు.ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పక ధరించాలి,కారు, పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి,మద్యం తాగి వాహనాలు నడపవద్దు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు,తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు,వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి లైసెన్స్ కలిగి ఉండాలి అని కోరారు.తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మిర్యాలగూడ పట్టణ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో అశోక్ రెడ్డి



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నేటి నుండి ప్రారంభోత్సవం కానున్న చెరువుగట్టు బ్రహ్మోత్సవాలు సంబంధించి ఏర్పాట్లను ఆర్డీవో అశోక్ రెడ్డి, డి.ఎస్.పి శివరాంరెడ్డి, పరిశీలించినారు. లక్షలాది మంది తరలివచ్చే భక్తులకు ఎటువంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాల్సిందిగా ఎండోమెంట్ శాఖ వారిని తెలుపుతూ అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినారు. స్వామివారి కళ్యాణం అగ్నిగుండాలు ప్రధాన ఘాట్లు, క్యూ లైన్ లు, ఈ టి సి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ నరసింహ, నార్కెట్ పల్లి ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, చిట్యాల సిఐ కె నాగరాజు, నార్కెట్ పల్లి ఎస? పందిరి విష్ణుమూర్తి , ఏఈ చెరువు గట్టు కిరణ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కె అరుణ్ , ఆర్ ఐ తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సాగుకు ప్రభుత్వ భరోసా: కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి



**మునగాల, మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను మరింత విస్తరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం (ఎస్?ఎమ్?ఏఎం) కింద మునగాల మండలానికి మంజూరైన వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి మాట్లాడుతూ 2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ కోసం కోదాడ డివిజన్ కు రూ.1.80 కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. ఇందులో భాగంగా కోదాడ డివిజన్ పరిధిలోని మునగాల మండలానికి రూ.21 లక్షలు మంజూరు కాగా, దరఖాస్తు చేసుకున్న 23 మంది రైతులకు రూ.4.50 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను అందజేసినట్లు వెల్లడించారు.మునగాల మండలానికి రెండు గడ్డి కట్టే యంత్రాలు (ఒకటి ఎస్సీ, ఒకటి జనరల్) మంజూరైనట్లు ఆమె తెలిపారు. అలాగే లక్ష రూపాయలకు మించిన యాంత్రికరణ పరికరాలకు దరఖాస్తు చేసుకున్న 12 మంది రైతులకు అవసరమైన ప్రక్రియ పూర్తైన వెంటనే పరికరాల పంపిణీ చేపడతామని స్పష్టం చేశారు.ప్రభుత్వ సబ్సిడీ ద్వారా అందించే వ్యవసాయ పరికరాల పంపిణీ కమిటీ నిర్ణయాల మేరకు జరుగుతుందని, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్థానికంగా నాణ్యతతో తయారుచేసే విధానానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీని ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు.రైతులు వ్యవసాయ సంబంధిత సమస్యలు లేదా ప్రభుత్వ పథకాల అమలులో ఎదురయ్యే ఇబ్బందులను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్, మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, తాడ్వాయి సర్పంచ్ కొలిశెట్టి రామ్బాయమ్మ బుచ్చి పాపయ్య, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఈడీఏ ప్రశాంతి, ఎమ్మార్వో సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈధరావ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, జానకి రెడ్డి, కాసర్ల బోస్, జిల్లేపల్లి శ్రీను, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం సీఎం ఆర్ఎఫ్



**చింతపల్లి, మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ ఆపన్న అస్తంగా పనిచేస్తుందని వెంకటంపేట మాజీ సర్పంచులు జితేందర్ రెడ్డి ,శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈరోజు గురువారము ఎమ్మెల్యే సహకారంతో రెండు లక్షల 50 వేల రూపాయలు గ్రామానికి చెందిన ఆమనూరి .మహేష్ కుమారుడు ఆమనూరు .మల్లికార్జున్ కు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమనూరు మహేష్ కి ఎల్వోస్ చెక్కు ఇప్పించిన ఎమ్మెల్యే బాలునాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# కనకదుర్గ, గౌరమ్మ సన్నిధిలో శివస్వాముల పూజలు



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**, గుర్రంపోడ్ మండలం చామ్లేడ్ గ్రామంలోని కనకదుర్గ కాలనీ గురువారం ఆధ్యాత్మిక నిలయంగా మారింది. కాలనీ వాసుల ఆధ్వర్యంలో స్థానిక కనకదుర్గమ్మ, గౌరమ్మ దేవాలయ ప్రాంగణంలో శివ స్వాములకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక వేడుక దేవాలయ అర్చకులు కొప్పోజు నాగరాజు చారి ఆధ్వర్యంలో, ప్రముఖ పురోహితులు అన్నెపర్తి శివాజీ శర్మ, భార్గవ్ శర్మల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. ఆలయంలోని అమ్మవార్లకు, స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు జరిపారు. అనంతరం శివ స్వాములకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళ హారతులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసేలా ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# బాధితుడి వద్దకే వెళ్లి ఫిర్యాదు నమోదు చేసిన కనగల్ పోలీసులు



**కనగల్, మేజర్ న్యూస్:** బాధితులు వివిధ కారణాల వల్ల పోలీస్ స్టేషన్?కు వచ్చి స్వయంగా ఫిర్యాదు ఇవ్వలేని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ పోలీస్ శాఖ పౌర కేంద్రిత / బాధిత కేంద్రిత పోలీసింగ్ విధానంలో భాగంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం అందించే వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది.ఈ క్రమంలో నల్లగొండ జిల్లా కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపురం గ్రామానికి చెందిన బొల్లిగొర్ల గురువయ్య అనే వ్యక్తి ఇటీవల ఒక వ్యక్తి దాడిలో గాయపడి, నల్లగొండలోని సంరక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం పోలీసు అధికారుల దృష్టికి వచ్చింది.ఇట్టి విషయంపై జిల్లా ఎస్పీ గారు స్పందించి, వెంటనే కనగల్ ఎస్ఐతో మాట్లాడగా, ఆయన ఆదేశాల మేరకు కనగల్ పోలీసు అధికారులు తక్షణమే స్పందించి బాధితుడి వద్దకు చేరుకున్నారు.గాయాల కారణంగా బాధితుడు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితి ఉండటంతో, పోలీసు అధికారులు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని కలుసుకొని, అతనికి జరిగిన అన్యాయాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. బాధితుడి వాంగ్మూలాన్ని అక్కడికక్కడే నమోదు చేసి, స్పాట్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. అనంతరం కేసుపై దర్యాప్తు ప్రారంభించి, నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో న్యాయం కోసం తప్పనిసరిగా పోలీస్ స్టేషన్?కు రావాల్సిన అవసరం లేదని, అవసరమైతే పోలీసులే బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా గాయపడిన వారు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు, వృద్ధులు, మహిళలు, అసహాయ వర్గాలకు బాధిత కేంద్రిత పోలీసింగ్ ద్వారా తక్షణ న్యాయం అందించడమే తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, రక్షణ, న్యాయం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఎవరైనా అన్యాయానికి గురైతే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

# అరైవ్-ఎలైవ్ రోడ్డు భద్రత అవగాహన: డిఎస్పీ శ్రీనివాసరావు

**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో డిఎస్పీ శ్రీనివాసరావు,నేరడుగొమ్ము ఎస? నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో అరైవ్ ...ఎలైవ్, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు బైకులు ఇవ్వొద్దన్నారు,ఒకవేళ మైనర్ బైక్ నడిపి ప్రమాదం చేస్తే తల్లిదండ్రులు కూడా శిక్షకు అర్హులన్నారు.మనం చేసే తప్పిదం వల్ల ఎదుటివారు బలయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థులు మీ తల్లిదండ్రులకి,మీ బంధువులకి మద్యం సేవించి వాహనం నడపరాదని అవగాహన కల్పించాలన్నారు,ఆ యొక్క బాధ్యత విద్యార్థుల పైన ఉందని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి మాట్లాడుతూ మీరు మంచిగా మీ యొక్క లక్ష్యాన్ని చేరుకోవాలంటే ముందు మీరు బైక్ లకు,మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు.ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని మనం కాపాడితే మనల్ని ధర్మం కాపాడుతుందన్న విధంగా విద్యో రక్షతి రక్షితః అంటే చదువుని మనం కాపాడితే చదువు మనల్ని కాపాడి ఉన్నత శిఖరాలకు చేరుతుందని అన్నారు. ముమ్మందు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చట్టాలు వస్తాయని తెలిపారు. సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర పోలీస్ శాఖ డిజిపి అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించారని అన్నారు.ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు, వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. వాహన దారుల నిర్లక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నవని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడం




ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు.ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పక ధరించాలి,కారు, పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి,మద్యం తాగి వాహనాలు నడపవద్దు,రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు,వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి లైసెన్స్ కలిగి ఉండాలి అని కోరారు.తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అని కోరారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది కలిసి డిఎస్పీ ని శాలువాతో సత్కరించారు.ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస రావు,ఎస్ఐ నాగేంద్ర బాబు, ప్రిన్సిపాల్ కొర్ర శిరీష,వైస్ ప్రిన్సిపల్ అజ్మీర కోటేష్ నాయక్,ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరకొండ నూతన ముఫ్తి గా సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి ఎంపిక



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ నియోజకవర్గ ముస్లిం మత పెద్ద గా, నూతన ముఫ్తి గా ఖాతీబ్ - ఏ - ఈదెన్ గా,ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ దేవరకొండ ఈద్గా కమిటీ ఎంపిక చేసింది. ఈ నెల 18 న స్థానిక మక్కా మస్జీద్ లో జరిగిన ఈద్గా కమిటీ సమావేశంలో ప్రజల అభీష్టం మేరకు ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి పేరును ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ ప్రతిపాదించారు. దింతో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం పలికారు. ప్రజల అభిష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు స్వర్గస్తులైన దేవరకొండ ముఫ్తి హాజ్రత్ మహ్మద్ జావీద్ హుస్సేన్ ఖాస్మి రహ్మతుల్లా అలైహి యొక్క పూర్తి బాధ్యతలు, సేవలు ఇక నుండి ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్, బక్రీద్ వేళా ఈద్గా లో జరిగే ప్రత్యేక ప్రార్థనలకు నూతన ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి సారథ్యం వహిస్తారన్నారనీ తెలిపారు. అనంతరం ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ ఈద్గా కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పూలమాలతో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రహత్ అలీ, గౌరవ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జావీద్ అలీ, జనరల్ సెక్రటరీ యండి ఇలియాస్ పటేల్, ఉపాధ్యక్షులు జాఫర్ ఖాన్, యండి షబ్బీర్, సెక్రటరీ ఇలియాస్ బాబా, జాయింట్ సెక్రటరీలు ఖైసర్, అఫ్రోజ్, సహాయ కార్యదర్శులు ముజీబ్, సయ్యద్ అజీజ్, సభ్యులు ఖుద్రతుల్లాహ్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, హమీద్, షకీల్, ఖాజ, షఫి, మంజూర్, అడ్వైజరీ కమిటీ సభ్యులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీ సమస్యలపై రిలే నిరాహార దీక్షలు

**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ,మార్కండేయ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి చేనేత కార్మికులు పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షను చేపట్టారు వారు మాట్లాడుతూ చేనేత రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి నేతన్న పొదుపు పథకాన్ని నిధులు వెంటనే విడుదల చేయాలి నేతన్న భరోసా కి నిధులు వెంటనే విడుదల చేయాలి. నేతన్న వర్క్ షెడ్లకు స్థలాలను వెంటనే ఏర్పాటుచేయాలి నేతన్న అభివృద్ధి కొరకు ప్రభుత్వం నూతన పథకాలను ఏరాపటు చేసి చేనేతకు బాసత గా నిలవాలి నేతలకు హెల్త్ కార్డు వెంటనే ఏర్పాటు చేయాలి. చేనేత కార్మికులకు జిఎస్టి తొలగించాల ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సాయినియాదగిరి , చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు జెల్లా నరేందర్ (నందు), నామాల జగన్మోహన్, ఎలగందుల లెనిన్, పెండెం విగ్నేష్, వంగరి రమేష్, మిరియాల వెంకటేశం, రాపోలు శ్రీనివాస్, గంజి బాల నరసింహ, ఎక్కలదేవి శ్రీనివాస్ , జెల్లనరహరి, రచ్చ సంతోష్, గర్దాసు మనోహర్, హైట్ పాముల మీనయ్య, గుంటి రవీందర్,




పారుపల్లి నరసింహ, బోడో కుమార్, మహేశ్వరం చంద్రమౌళి, చిందం యాదగిరి, పసునూరి ప్రభాకర్, బోడ ఈశ్వర్, కర్నాటి వెంకటేశం, చిందం సత్యనారాయణ, సుంకి విక్రమ్, గుంటి రమేష్, కూరపాటి నవీన్, పాల్గొన్నారు.

# నిష్పక్షపాతమైన వార్తలతో సామాజిక అభివృద్ధికి దోహదపడేది "సూర్య" దినపత్రిక

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## సూర్య నేటి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** నిష్పక్షపాతమైన వార్తలతో సామాజిక అభివృద్ధికి దోహదపడేది సూర్య నేటి దినపత్రిక అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మండల విలేఖరి వంగూరి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సూర్య నేటి దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను,ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సూర్య దినపత్రిక ప్రజాపక్షంగా నిలబడి, ప్రతి నిత్యం వినూత్నమైన వార్తలను వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు. నూతన సంవత్సరంలో కూడా పత్రిక మరింత ప్రజాదరణ పొందుతూ, విలువైన జర్నలిజాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం సూర్య దినపత్రిక యాజమాన్యానికి, సంపాదక బృందానికి ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నిజాయితీతో కూడిన వార్తలతో తీసుకువస్తున్నందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ , పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ ,జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, ఫకీరు యాదిరెడ్డి,గునిగంటి రమేష్ గౌడ్,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,పడమటి భూపాల్ రెడ్డి ,అంబరీష్ రెడ్డి,సర్పంచ్ ఇట్ట మోని గీత మహేష్,పాక జంగారెడ్డి ,పాక రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కలబంద సాగును పరిశీలించిన శాస్త్రవేత్తలు



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మండలంలోని పాటిమట్ల గ్రామంలో రైతు తేలుకుంట్ల రామ్మూర్తి 9 ఎకరాలలో సాగుచేసిన అలోవేరా (కలబంద) సాగును గురువారం గడ్డిపెల్లి కృషి విజ్ఞాన కేంద్రం (కె వి కె) సీనియర్ సైంటిస్ట్ డి నరేష్, హార్టికల్చర్ సైంటిస్ట్ సిహెచ్ నరేష్,సాయిల్ సైన్స్ ప్రతినిధి ఏ కిరణ్ పరిశీలించారు.తొమ్మిదేళ్లుగా అలోవెరా సాగు చేసి కాస్మోటిక్ కూల్ డ్రింక్ పరిశ్రమలకు సరఫరా చేస్తూ లాభాలు గడిస్తున్న తీరుపై వ్యవసాయ క్షేత్రాన్ని నిర్వహించే మదూరి రాజి రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అలోవెరా నుంచి గుజ్జును వేరు చేసే విధానాన్ని దానిని వివిధ కంపెనీలకు అమ్ముతున్న విధానాన్ని, గుజ్జు నుంచి వృధాగా మిగిలిపోయే దానిని ఎరువుగా మార్చి మళ్లీ వ్యవసాయంలో వినియోగించడాన్ని తెలుసుకున్నారు. పూర్తిగా సేంద్రియ పద్ధతిలోనే సాగు చేస్తున్నట్లు రాజిరెడ్డి వివరించారు. అలోవెరా పది ,పదిహేను ఎకరాల్లో సాగు చేయడం వల్ల లాభాలు వస్తాయని నేడు కాస్మోటిక్స్, కూల్ డ్రింక్, జ్యూస్ కంపెనీలు అలోవెరాను కొనుగోలు చేస్తున్నందున మంచి లాభాలు గడించే అవకాశం ఉందని వివరించారు. రాజిరెడ్డి అనుభవాల ద్వారా రైతులకు అవగాహన కల్పించి అలోవెరా సాగును విస్తృతం చేస్తామని శాస్త్రవేత్తలు తెలిపారు. అలోవెరా గుజ్జును తీసే విధానాన్ని,నీరు యాజమాన్య పద్ధతులు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# చేనేత టై అండ్ డై అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని చేనేత టై అండ్ డై అసోసియేషన్ భవనంలో గురువారము చేనేత టై అండ్ డై చీరల ఉత్పత్తిదారుల సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత పురుషోత్తం, తడక వెంకటేశ్వర్లు, కర్నాటి ధనుంజయ, బడుగు చండికేశ్వర్, భారత వాసుదేవ్,తడక రమేష్, భారత లవ కుమార్, సురపల్లి రమేష్, చిక్క కృష్ణ,సీత సత్యనారాయణ, ఎన్నం శివకుమార్, హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రమాణస్వీకారం నిర్వహించారు.అధ్యక్షులు కర్నాటి బాలరాజు,ఉపాధ్యక్షులు కుడికాల రామ్ నరసింహ ,గంజి బాలరాజుప్రధాన కార్యదర్శి ఈపూరి ముత్యాలుసహాయ కార్యదర్శులు గోలి యాదగిరి ,దుద్యాల రామకృష్ణ, రచ్చ సురేష్,సాంస్కృతిక కార్యదర్శులు సీత భవాని శంకర్ , కందగట్ల శంకరయ్య, సీత లక్ష్మణ్,కోశాధికారి వనం దశరథ,సహాయ కోశాధికారి సీత కృష్ణ,డైరెక్టర్స్ కడవేరు సత్యనారాయణ,కడవేరు భాస్కర్, వేముల నరేష్ , నామాల హరిబాబు , సూరేపల్లి జగదీష్ గా ప్రమాణస్వీకారం చేశారు.

# ఫిబ్రవరి 12 న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలి

**కోదాడ, మేజర్ న్యూస్:** ఆర్టీసీ రక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొ నాలని స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కే ఎస్ రెడ్డి పిలుపునిచ్చారు.కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవాలని, ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణచేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీడిమాండ్ డే" పిలుపులో భాగంగా గురువారం కోదాడ డిపోలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లు గా మార్చి కార్మిక హక్కులను హరించిందన్నారు. కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి ప్రైవేటీకరణను శరవేగంగా ముందుకు తీసుకెళుతుందన్నారు. ఆర్టీసీ కార్మికులకు 2021-2025 వేతన సవరణచేయకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా దిక్కుతోచని స్థితిలో నెట్టబడుతున్నరన్నారు . సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ పాలసీ శ్రమశక్తి నీతి -2025 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో కార్మిక సంఘాల పై ఉన్న ఆంక్షలు ఎత్తివేసి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్




చేశారు. బకాయిలు చెల్లించాలని, ప్రజా రవాణా ఆర్టీసీ ని కాపాడే బాధ్యత ప్రభుత్వానిదేనని గుర్తు ఎరగాలని హితవుపలికారు. అనంతరం డిపో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. డిపో,అధ్యక్ష కార్యదర్శులుగా సతీష్,సోమయ్య లను ఏకగ్రీవంగా ఎన్ను కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, డిపో నాయకులు శ్రీదేవి, నాగమణి, వెంకటేశ్వర్లు, సరోజన, శ్రీనివాస్, డి ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి సహకరించాలి



**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:** అడవిదేవులపల్లి మండల కేంద్రంలో నెలకొన్న పలుసమస్యలను అడవిదేవులపల్లి సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్యనల్గొండ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి వివరిచి..అభివృద్ధికి పూర్తి సహకారం కావాలని... కోరినాఅడవిదేవులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్య ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** రానున్న మున్సిపల్ ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే ఎర్రజెండా బిడ్డలను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు విజ్ఞప్తి చేశారు. గురువారం కూరెళ్ళ నర్సింహా అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలలో పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని, మున్సిపాలిటీలకు సొంత భవనాలు, చెత్త డంపింగ్ యార్డులు లాంటి కనీస వసతులు లేకుండా మున్సిపాలిటీలు ప్రజలకు ఎలా సేవలు అందిస్తాయని ప్రశ్నించారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, భవన కార్మిక సంఘం జిల్లా నాయకులు కూరేళ్ళ నర్సింహా, కూరపాటి రాములు, గుండు లక్ష్మి, మన్నెబోయిన అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ డైరీల అందజేత



మోత్కూర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ టాస్కా మోత్కూరు మండల శాఖ వారి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తెలంగాణ 2026 క్యాలెండర్, డైరీలను సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఎస్ఐ కొంపెల్లి సతీష్ కు అందచేశారు అనంతరం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షులు సూరోజు భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి అవిశెట్టి అవిల్లిమల్లు,జిల్లా కౌన్సిలర్లు మోత్కూరు బ్రహ్మచారి, తోగిటి మనోహరాచారి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ రవాణా కార్యాలయాన్ని త్వరలో గుడిబండకు మారుస్తాం

**ఇన్‌చార్జ్ జిల్లా రవాణా అధికారి ఎస్. జయప్రకాశ్ రెడ్డి.**



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ రవాణా శాఖ యూనిట్ కార్యాలయాన్ని గుడిబండలో కేటాయించిన 2 ఎకరాల నూతన స్థలానికి తరలించనున్నట్లు ఇన్?చార్జ్ జిల్లా రవాణా అధికారి ఎస్. జయప్రకాశ్ రెడ్డి వెల్లడించారు. గురువారం కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఈ స్థలాన్ని సూర్యపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కొదాడ ఆర్డీవో, తాసిల్దార్లు సమన్వయంతో రవాణా శాఖకు కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు రాజా మొహమ్మద్, కె. శ్రీనివాసులు, అసిస్టెంట్ మోటార్ వాహన తనిఖీ అధికారులు సంపత్ గౌడ్, జి.ఆర్. చరణ్ కొదాడ మోటార్ వాహన తనిఖీ అధికారి జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## జూపిటర్ వెహికల్ పంపిణీ



గరిడేపల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రజా.ప్రభుత్వం మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో దివాంగుల సహకార సంస్థ తెలంగాణ ప్రభుత్వం నుండి రాయినిగూడెం కు చెందిన అమరారపు శ్రీనివాస్ గురువయ్య కు టీవీఎస్ జూపిటర్ వేవహికిల్ రాయిని గూడెం సర్పంచ్ రామంజిగౌడ్ ద్వారా పంపిణీ చేశారు.

## కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పోటీ



**కోదాడ, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ కి త్వరలో జరగనున్నఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు తెలిపారు.బుధవారం స్థానిక కోదాడ పట్టణం సుందరయ్య భవన్లో జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశం కర్ణకోటి నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులతో కలుపుకొని ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కోదాడ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సిపిఎం బరి లో నిలుస్తుందని ఆయన తెలిపారు.పేదల కోసం పేద ప్రజల కోసం అనునిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహించే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు మెదరమట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు వి నారాయణ, కోదాడ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, పట్టణ కమిటీ సభ్యులు కుక్కడపు నళిని, గొర్రె ముచ్చు మరియన్న,నక్క గోపి, పాప చారి,జంగపల్లి శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లు బదిలీలో భాగంగా గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ గా సిహెచ్ నాగరాజు మున్సి పల్ కార్యాలయం నందు బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరచింత మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తుండగా బదిలీలో భాగంగా నేరేడుచర్లమున్సిపల్ కమిష నర్ గా వచ్చినట్టు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

**సంస్థాన్ నారాయణపురం, మేజర్ న్యూస్:**



క్రీడలతో యువకులలో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సంస్థాన్ నారాయణపురం ఎంపీడీవో ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ రవీణ, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా ఒక యువజన సంఘాన్ని స్థాపించి గ్రామంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం నేటి యువతకు ఆదర్శనియమని అన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేయడంలో నీటి యువత ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,రుద్ర రాములు,పబ్బు మాదవులు,వీరమళ్ళ బాలరాజు,వీరమళ్ళ గోపాల్ బచ్చనగోని గాలయ్య,ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి,దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ,చిలివేరు సంజీవ,పందుల యాదగిరి,సింగపంగ రమేష్,పందుల వెంకటేష్,గడ్డం యాదగిరి, నోముల యాదయ్య, వలిగొండ మాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో క్రీడా సంబరాలు

**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** మిర్యాలగూడపట్టణంహౌజింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని నేటి నుండి మూడు రోజుల పాటు క్రీడా పండుగను పాఠశాల ప్రిన్సిపాల్ కె.కె. జయరాజన్ దీపాన్ని ( కాగడా) వెలిగించి, జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల ఒత్తిడి నుండి ఉల్లాసం కోసం ప్రతి సంవత్సరం జనవరి లో మూడు రోజులు క్రీడా సంబరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడా సంబరాలలో నర్సరీ నుండి పదవ తరగతి చదువుతున్న బాల బాలికలు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు . క్రీడలు పిల్లలలో ఆత్మ విశ్వాసాన్ని నింపడమే కాకుండా, మానసికంగా ఉత్సాహవంతులు అవుతారని, శారీరకంగా దృఢంగా తయారు అవుతారన్నారు . చదువుతో పాటు సమానంగా క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తూ తమ పాఠశాలలో ప్రతి రోజూ ఆటలను ఆడించడమే కాకుండా ప్రతి సంవత్సరం మూడు రోజులు క్రీడలను స్పోర్ట్స్ మీట్ అనే పేరుతో ఒక పండుగలా నిర్వహిస్తామని, దీని వలన పిల్లల్లో మానసిక వత్తిడి తగ్గి, మరిత చురుకుగా తయారవుతారనీ, దానితో పాటు ఆలోచన శక్తి పెరిగి, చదువులో కూడా బాగా రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జిన్సి జయరాజన్ , హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్ టి. ఎం. , ఐఐటి ఇన్చార్జి వై.ప్రసాద్ , ప్రైమరీ ఇన్చార్జి రాధిక



, పి.ఈ.టి. లు శివ శంకర్, నీలం రమేష్ తో పాటు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు. ఈ క్రీడలలో బాల్ బ్యాలెన్సింగ్, బాంబ్ ఇన్‌ద సిటీ డక్ వాకింగ్, బ్యాక్ వాకింగ్, యాక్టివిటీ గేమ్, రన్నింగ్, ఫ్రాగ్ జంపింగ్, కప్ బ్యాలెన్సింగ్, సీడ్ గేమ్, బాటిల్ గేమ్, స్కిప్పింగ్, లెమన్ స్పూన్, త్రో బాల్, డస్టర్ గేమ్, కబడ్డీ , క్రికెట్, కుంటుడు, ఖో ఖో, స్కిప్పింగ్ వంటి అంశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు.

## గురుకుల టీజీ సెట్ దరఖాస్తు గడువు పొడిగింపు



**మునుగోడు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ఐదోతరగతి ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష టీజీసెట్-2026 దరఖాస్తు గడువు ఈ నెల 25 వరకు పొడిగించినట్లు గురుకుల సెట్ చీఫ్ కన్వీనర్, ఎస్సీ గురుకులసొసైటీ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆదేశానుసారం మునుగోడు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కంకణాల సంధ్యారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 1.44 లక్షల దరఖాస్తులు వచ్చాయని అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఈ గడువు పెంపు నిర్ణయం ప్రభుత్వం తీసుకుందన్నారు. దరఖాస్తుల్లో ఏమైనా సవరణలు ఉంటే జనవరి 25 సాయంత్రం 5 గంటల వరకు ఎడిట్? ఆప్షన్? అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. గురుకుల సెట్? ప్రవేశపరీక్ష దరఖాస్తు గడువు పొడిగించినందున, మరింత మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## బాల్యవివాహాలను నిర్మూలించాలి



మర్రిగూడ, మేజర్ న్యూస్: బాల్య వివాహాలను నిర్మూలించడంలో ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతగా గుర్తించాలని మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ అన్నారు. గురువారం ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్స్ సహకారంతో బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలను అరికట్టాలంటే ముందు వారి తల్లిదండ్రులకు సమాజంపై అవగాహన కల్పించాలని తెలిపారు. బాల్య వివాహాల వల్ల అనర్థాలను వివరించారు. సమాజంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు ఈ సంస్థ చేపట్టిన ఈ కార్యక్ర మాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నేరుగా యూరియా ను అందించాలి



**మిర్యాలగూడ (వేములపల్లి), మేజర్ న్యూస్:** ప్రభుత్వం యాప్‌ద్వారా యూరియా సరఫరా చేయాల నే నిబంధనతో సన్నకారు చిన్న కారు రైతులు అయోమయాని కి గురై అనేక ఇబ్బందులు పడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, వేములపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలోఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నూతనంగా తీసుకు వచ్చిన యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేసేందుకు సన్నకారు చిన్న కారు రైతులకు అవగాహన లేకపోవడంతో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాప్ గురించి అవగాహన కలిగిన పెద్ద రైతులు మిరప పంట సాగు పేరుతో ఎక్కువ మొత్తంలో యూరియా ను బుక్ చేసుకుని తీసు కుని వెళుతుండగా సన్నకారు చిన్న కారు రైతులు యాప్ ద్వారా యూరియా ఆన్ లైన్ చేసుకుంటే ఒకటి రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారన్నారు. దీంతో సన్న చిన్న కారు రైతులకు తీరని నష్టం వాటిల్లుతుందని ప్రభుత్వం యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేసే పద్ధతికి స్వస్తి పలికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు నేరుగా యూరియాను అందించాలని ఆయన కోరారు.

## క్రీడలతోనే శారీరక మానసిక ఉల్లాసం

పెన్ పహాడ్,మేజర్ న్యూస్:



క్రీడలతోనే శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగుతుందని బుధవారం గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి, మండల విద్యాధికారి నకిరేకంటి రవి తెలిపారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో మండల విద్యాధికారి, స్థానిక ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడలను స్థానిక సర్పంచ్ ఒగ్గు రవి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి, మండల విద్యాధికారి నకిరేకంటి రవి మాట్లాడుతూ. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీ ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు. తద్వారా శారీరకం గా దృఢంగా ఉండటానికి దోహదపడు తుందన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం అందిస్తుందని సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్, కృష్ణ ప్రసాద్, ఆనంద్ భాస్కర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన సాగర్ ఆస్పత్రి కాంట్రాక్ట్ సిబ్బంది



**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:** కార్మిక చట్టాలను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు కోడ్ల విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్లతో ఫిబ్రవరి 12వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్. కె బషీర్ ఆధ్వర్యంలో గురువారం సాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టు సిబ్బంది ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ హరికృష్ణకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్ కె బషీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడ్లను అమలు చేయటానికి గత సంవత్సరం నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను రద్దు చేసి, ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ల తో జాతీయస్థాయిలో దేశవ్యాప్తంగా ఫిబ్రవరి12వతేదీన ఒక్కరోజుసమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు .జాతీయ కార్మిక సంఘాలు,ఫెడరేషన్లు నిర్వహించే ఈ సమ్మె లో కార్మిక, రైతు,వ్యవసాయ కార్మికసంఘాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గోవిందు రాజు, గుజ్జుల కొండలు నాగార్జునసాగర్ కమ లా నెహ్రూ ఆసుపత్రి కాంట్రాక్ట్ సిబ్బంది చంద్ర శేఖర్, దేవయ్య, పాపయ్య, సైదులు, శ్యాంప్రసాద్, దుర్గయ్య, నాగమణి, నాగరత్నమ్మ, ఆదిలక్ష్మి, భారతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, ఎంపీడీవో మునయ్యతో కలిసి గురువారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి అనంతరం వంటశాలను పరిశీలించారు. మధ్యాహ్నం వండుతున్న ఆహారాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయుడు రూప్ సింగ్, వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్, కార్యదర్శి యూసఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జన్మించిన ఆడబిడ్డకు 5 వేల ప్రోత్సాహకం అందజేత



బీబీనగర్,మేజర్ న్యూస్: మండలంలోని రహీంఖాన్‌గూడ గ్రామంలో ఆడపిల్లల భవిష్యత్‌కు గ్రామ సర్పంచ్ నవ్వ శృతి అరవింద్ తనవంతు భరోసా ఇచ్చారు. గ్రామంలో ఇటీవల జన్మించిన ఓ ఆడబిడ్డకు తన సొంత నిధుల నుంచి 5,000 వేల రూపాయల నగదు సహాయాన్ని గురువారం చిన్నారి తల్లిదండ్రులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను మహిళా సర్పంచ్?గా ఎన్నికైన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని తన పదవీకాలం మొత్తం గ్రామంలో జన్మించే ప్రతి ఆడబిడ్డకు 5వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు.ఇటీవల పక్క గ్రామమైన పడమటి సోమవారం గ్రామంలో జన్మించిన పసిపాపను వదిలివేసిన ఘటన సామాజిక మాధ్యమాల్లో చూసి మనసు చలించిందని ఆవేదన వ్యక్తం చేశారు.తాను కూడా ఒక ఆడబిడ్డేనని, ఆడపిల్లను భారం అనుకునే ఆలోచనలు ఈ ఆధునిక యుగంలోనూ కొనసాగడం బాధాకరమన్నారు.గ్రామంలో మహిళలను అన్ని రంగాల్లో ముందుండేలా చేయడమే తన ముఖ్య లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మంచాల రవికుమార్ ,గ్రామ ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ గన్నెబోయిన సత్యనారా యణ గౌడ్, వార్డు సభ్యులు మంచాల కుమార్,ఎలిమినేటి శంకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల రామారావు గౌడ్,మాజీ ఉప సర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్?, నాయకుతు కునోజు నరసింహాచారి, నోముల రాంరెడ్డి, మంచాల నరహరి, పంజాల గణేష్, పబ్బాల బాల్రాజ్, మారబోయిన జంగయ్య పాల్గొన్నారు.

# ప్రారంభమైన ధూపహాడ్ ఉర్సు ఉత్సవాలు



**పెన్ పహాడ్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ధూపహాడ్ మహబూబా దర్గాలో ఉర్సు ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం జాన్ పహాడ్ నుండి పవిత్ర బంధం తీసుకువచ్చి ధూపహాడ్ గ్రామ పురవీధులలో ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకు వస్తారని దర్గా ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు గోపగాని సందీప్ , హుస్సేన్ , గురవయ్య , సైదులు , లక్ష్మీనారాయణ వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నుండే కాకుండా వివిధ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. నమ్మిన భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా, మత సామరస్యానికి ప్రతీకగా ఉత్సవాలకు ఘనమైన చరిత్ర ఉంది. భక్తులు తమ కోర్కెలు తీరితే కందూరు. పేరిట మొక్కులు చెల్లించుకుంటారు. సంతానం లేని వారు సంతానం కలిగితే మెహబూబా పేరును పుట్టిన బిడ్డలకు నామకరణం చేస్తుంటారు. ఈ ఉర్సు ఉత్సవాలను అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు.

**నాగుల పుట్ట.. దీపం విశిష్టత:**

ఆనాడు దట్టమైన అరణ్య ప్రాంతంలో వచ్చే భక్తులకు అండగా ఉండేందుకు నాగుపాము ఉండేదని. హిందువుల ఆరాధ్య దైవమైన నాగేంద్రుని ముస్లింలు కూడా పూజించడం విశేషం. అలాగే దర్గాలో సమాదులు వెలిసిన నాటి నుండి ఈదీపం నిత్యం వెలుగుతూనే ఉంది. భక్తులు దీపారాధన నూనెను ఎంతో పవిత్రం గా భావించి నొప్పులు ఉన్న చోట రాసుకుంటే తగ్గుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు. ఈదీపంలో ప్రతీ శుక్రవారం రోజు వచ్చే భక్తులు నెయ్యి నూనెను దీపంలో పోస్తుంటారు. ఇక్కడికి వచ్చే భక్తులు సమాది చుట్టూ ఉన్న గ్రిల్స్కు తాళాలు వేస్తారు. తమ కోర్కెలు తీరిన వెంటనే వచ్చి ఇక్కడ కందూరు చేసుకుని తాలాలు తీయడం అనాదిగా వస్తున్న ఆచారం.

కందూరు... దర్గా కు ప్రతీ శుక్రవారం దర్శనానికి వచ్చే వారు, ఉర్సుకు వచ్చే వారు అక్కడ తీర్చుకునే మొక్కులను కందూరు అంటారు. కందూరు మొక్కులో మేకపోతు, గొర్రె పొట్టేలును నివేదనగా ఇవ్వడం ఆచారంగా వస్తోంది. భక్తులు తమ మొక్కు ప్రకారం మేక, పొట్టేలును తీసుకొచ్చి వాటికి స్నానం చేయించిన అనంతరం అలాల్ చేయిస్తారు. సఫాయి బావి నీటితో వండి దర్గాలో నివేదన(ఫాయితాలు) ఇచ్చి దర్శనంతో పాటు మొక్కు చెల్లించుకుంటారు" ఆ తర్వాత బందు మిత్రులకు భోజనాలు పెడతారు.

# విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ మండలంలోని ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ్రావీణాజీ+ఖూ నిధుల నుండి మంజురు అయిన రూ.2 (రెండు )కోట్లతో అదనపు తరగతి గదులు నిర్మాణానికి, రూ. 80 లక్షలతో బోధన సిబ్బంది కోసం ప్రత్యేక గదుల నిర్మాణ పనులకు అధికారులు , ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్రప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా అదనపు తరగతి గదులను నిర్మిస్తున్నామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.తరగతి గదుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు.దశల వారీగా అన్ని పాఠశాలలు అభివృద్ధి చేయడం జరుగుతుందని, విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువ ్రలు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావారణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పేదలందరికీ మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు.విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకుంటూ లక్ష్య సాధన దిశగా చదువుల్లో రాణించాలన్నారు.గిరిజనులకు సమగ్రాభివృద్ధి కల్పించడం, పేదల సొంతింటి కలను నెరవేర్చడం, వారి పిల్లలకు నాణ్యమైన అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించ్డమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.అసాధ్యం అన్నది సాధ్యం చేసి చూపడమే మా ప్రభుత్వ లక్ష్యమ?న్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణి చేయడం జరిగింది.దేవరకొండ నియోజక వర్గంలో 149 గ్రామంలో 14.90 కోట్ల రూపాయలతో వివో బిల్డింగ్ మంజూరు కాగా త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తాం అని అన్నారు.మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక బలం, సమాన అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రభుత్వం నుంచి మంజూరు అయిన స్పింక్లర్స్ ను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.

# గోపాల మిత్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా చెరుకు శ్రీనివాస్



**కట్టంగూర్, మేజర్ న్యూస్:**గోపాల మిత్ర సర్వీస్ అసోసియేషన్నల్లగొండజిల్లా నూతనంగా ఎన్నికైన కమిటీ. వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేరుకు శ్రీనివాస్ ,55 మంది సభ్యులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది ఈ సందర్భంగా చేరుకు శ్రీనివాస్ మాట్లాడుతూ గోపాల మిత్రులకష్ట, సుఖాల్లో వారి యొక్క శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ ముందు ఉండి నడుస్తానని ప్రతి సమస్య పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులకు రాష్ట్ర, జిల్లా అధికారులకు దృష్టి కి తీసుకొని వెళ్ళి నావంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చాడు.

# గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పాలి




**నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్:** జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ఉన్నందున గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పి పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని నార్కెట్ పల్లి కి నూతనంగా వచ్చిన ఎస? విష్ణు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తదనంతరం వారిని సన్మానించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఎడ్ల మహాలింగం,రమేష్ చారి, వారు మాట్లాడుతూ, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ ఎలక్షన్లు శాంతియుతంగా, న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం. కాబట్టి, గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరడం జరిగింది .కుల, రాజకీయ **ఆధిపత్య నియంత్రణ:** గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున, వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలన్నారు. .ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలిఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బీసీ సంఘం నాయకులు రమేష్ చారి, సూరయ్య,మణిల్, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవం



**చింతపల్లి, మేజర్ న్యూస్.** మత సామరస్యానికి ప్రతీక గట్టు పిల్ల దర్గా ఉరుసు అని బిఆర?స్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్. బిల్య నాయక్ అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ పరిధిలోని గట్టు పీర్ల దర్గా ఉర్సు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు బిఆర?స్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్. భిల్యా నాయక్ నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు బీల్యా నాయక్ ని సన్మానించారు ఈ కార్యక్రమంలో జైపాల్ నాయక్, కేతావత్. కిషన్ నాయక్, ఉర్సు నిర్వాహకులు పడకంటి. జంగయ్య,మోగుతాల. దుర్గయ్య గౌడ్,ముద్దం. తిరుపతి, , ముజావర్. నిరంజన్, ముస్లిం మత పెద్దలు, పోలేపల్లి రాంనగర్ గ్రామ ప్రజలు, సమీప గ్రామాల ప్రజలు ,పాల్గొన్నారు.

# ఆలయంలో వైభవంగా నిత్యారాధనలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరి పుణ్యక్షేత్రంలో గురువారం పంచనారసింహులను ఆరాధిస్తూ చేపట్టిన నిత్య పూజలు ఆలయ ఆచారంగా కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారులు గర్భాలయ ద్వారాలను తెరచి మూలవరులను హారతినిచ్చి కొలిచారు. పాలతో నిజాభిషేకం నిర్వహించాక, తులసి పత్రాలతో అర్చన చేపట్టారు. మహా ముఖమండపంలో అష్టోత్తరం, సువర్ణ పుష్పార్చన క్రతువులు కొనసాగించారు. ఉగ్ర నరహరిని శాంతింప జేసేందుకు శ్రీ సుదర్శన నా రసింహ హోమం నిర్వహించారు. లోక కళ్యాణార్థమై శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై సేవా పర్వాన్ని నిర్వహించారు. సాయంత్రం అలంకార జోడు సేవలు మంగళ వాయిద్యాలు, మంత్ర పటణాలతో మాడవీధులలో ఊరేగించారు. రాత్రి గర్భాలయంలోని స్వయంభూలను కొలుస్తూ ప్రత్యేక ఆరాధన జరిపారు. దర్బారు సేవోత్సవంలో నిత్య ఆదాయం వెల్లడించారు.

# మందకృష్ణ మాదిగ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి



**పెన్ పహాడ్,మేజర్ న్యూస్:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భారీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి వేలాది మంది కార్యకర్తలు కదలి రావాలని కోరారు.మండల పరిధిలోని మాచారం, ధూపహాడ్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమక్షంలో మండల అధ్యక్షులు కొండేటి గోపి మాట్లాడుతూ కార్ల రాజేష్ మృతి కారాకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చెపట్టిన కార్యక్రమంలో భాగంగా పెన్ పహాడ్ మండలానికి ఈనెల 27వ తారీఖున భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండేటి గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేటి గోపి మాదిగ ఎమ్మార్పీఎస్ పెన్ పహాడ్ మండల అధ్యక్షులు, కొండమిది గోపి మాదిగ ఎమ్మార్పీఎస్ పెన్ పహాడ్ మండల ఉపాధ్యక్షులు , గుగ్గిళ్ళ శాంసన్ మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షులు, గుగ్గిళ్ళ పిచ్చయ్య మాదిగ దూపహాడ్ గ్రామశాఖ అధ్యక్షులు, సైదులు, ఏడుకొండలు, చిత్రం వంశీ, చిత్రం సందీప్, చిత్రం పవన్, చిత్రం ముత్తయ్య, గద్దల శీను, గద్దల నవీన్, ఒగ్గు పెంటయ్య, గద్దెల ప్రణయ్, చిత్రం శేఖర్, గుగ్గిళ్ళ లక్ష్మమ్మ, జిల్లా జానకమ్మ, గుగ్గిల ఝూన్సీ, గుగ్గిళ్ళ సుజాత, గుగ్గిళ్ళ అరవింద్, గుగ్గిళ్ళ సుధాకర్, మేకల సందీప్, మాతంగి కళ్యాణ్ రాజ్, మేకల మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల, మరణాల నివారణ అందరి లక్ష్యం

## ఎస్పీ కె నరసింహ
## - 150 మంది పౌరులకు హెల్మెట్స్ పంపిణీ



**సూర్యాపేటక్రైమ్, మేజర్ న్యూస్:** గురువారం జరిగిన అరైవ్ ... ఎలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం, జాతీయ రోడ్డు భద్రత మాసత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో . పట్టణ పోలీసులు , ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యం లో 2000 వేల మంది విద్యార్థులు, ఆటో, బారి వాహనాల డ్రైవర్స్, స్థానిక యువత, పౌరులతో కలిసి రోడ్డు భద్రత అవగాహన బారి ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ హాజరై ప్రారంభించారు. స్థానిక 60 ఫీట్ల రోడ్డు నుండి ప్రారంభమై నల్లాల బావిసెంటర్, వాణిజ్య భవన్, శంకర్ విలాస్ సెంటర్, ట్యాంక్ బండ్ చౌరస్తా ల మీదుగా ఎవిఎం స్కూల్ వరకు నిర్వహించారు. జర్నలిస్టు లకు, టీచర్స్ కు, పౌరలకు 150 హెల్మెట్ పంపిణీ చేశారు. అనంతరం ఎవిఎం స్కూల్ నందు ఏర్పాటు చేసిన సమావేశం నందు ఎస్పి విద్యార్ధులను, డ్రైవర్లను ఉద్యేసించి మాట్లాడారు.నేటి బాలలే రేపటి పౌరులు, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం విద్యార్థులు భాగస్వామ్యం కావాలి, అంబాసిడర్స్ గా ఉండాలి, తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత గురించి, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు తెలియజేయాలి. రోడ్డు ప్రమాదాల ,మరణాల నివారణ, ప్రతిఒక్కరి లక్ష్యం కావాలి, ప్రస్తుత సమాజంలో దేశరక్షణలో కంటే రోడ్డు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడేవారు ఎక్కువగా ఉన్నారు. దేశంలో సంవత్సరానికి 5 లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటిల్లో 1.5 లక్షల పైగా పౌరులు మరణిస్తున్నారు, 4 లక్షల వరకు క్షతగాత్రులు అవుతున్నారు, మన తెలంగాణా రాష్ట్రంలో సంవత్సరానికి సగటున 7 వేల మందికి పైగా పౌరులు ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు అని అన్నారు. ఈ ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ బాధ్యత .సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ డిజిపి అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించడం జరిగినది అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు నిర్వ హించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో రోడ్డు భద్రత పట్ల ప్రజలకు, విద్యార్థులకు, వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. వాహన దారుల నిర్లక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నవి అని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటిం చడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి అని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పక ధరిం చాలి, కారు, పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి, మద్యం తాగి వాహనాలు నడపవద్దు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, వాహనా లకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి లైసెన్స్ కలిగి ఉండాలి అని కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో బాధ్యతగా ఉంటాం, రోడ్డు భద్రత నియమ నిభంధనలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో రోడ్డు భద్రత గురించి వివరించారు.పోలీస్ సేవలో వేగం పారదర్శకత పెంచడంలో భాగంగా రాష్ట్ర డిజిపి ఆదేశాలకు. "బాధితుల ఇంటి వద్దనే పోలీస్" ఇంటి నుండే ఎఫ?ఆర్? అనే ప్రణాళికను తీసుకొచ్చారని దీనిలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పని చేస్తుందని తెలిపినారు. ఈ కార్యక్ర మం ద్వారా అభద్రతాభావంలో ఉన్న వారికి త్వరగా పోలీస్ సేవలు అందుతా యని, ఎవ్వరూకూడా పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు .ఈ కార్యక్రమం నందు స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్టిసి డివిజనల్ మేనేజర్ సునీత, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆదిత్య, ఎస? లు సాయిరాం, బాలు నాయక్, ఏడుకొండలు, శివతేజ, మహేందర్, బాలు నాయక్, శ్రీకాంత్, మహేష్, ఆటోమొబైల్ షో రూమ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కమలాకర్, పోలీసు సిబ్బంది, ఆర్టీఏ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## యూరియా యాప్ తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్



మర్రిగూడ, మేజర్ న్యూస్: ఆరుగాలం కష్టపడి పండించే పంటకు అన్నదాతలు అవస్థల పాలవుతున్నారని బీఆర్ఎస్ ఆవేదన వ్యక్తం చేశారు రైతుల యూరియా వితరణ పై విధించిన నిబంధనలు సడలించాలని కోరుతూ గురువారం మం డల కేంద్రం లోని బస్టాప్ లో వాహనాలను నిలిపివేశారు. ధర్నా చేపట్టి నిరసన చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం తీసుకువచ్చిన ఆన్లైన్‌యాప్ విధానంతో నిరక్ష రాసులు అయిన రైతులకు అవగాహన లేక ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. యూరియా అందుబాటులో ఉన్న క్షణాల్లో అయిపోతుందని దీంతో ఇబ్బందులు తప్పటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి మర్రిగూడ ఎస్.ఐ మునగాల కృష్ణారెడ్డి తో బాటు, సంఘటన స్థలానికి చేరుకున్న మునుగోడు వ్యవసాయ సహయ సంచాలకులు వేణుగోపాల్ సమస్య ను ఉన్నతాధికారుల దృష్టికి కెల్లి పరిష్కరిం చేం దుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం తో నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండలంబిఆర్ఎస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న విద్యార్థులను ఆదుకోవడమే ఫౌండేషన్ లక్ష్యం



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న విద్యార్థులను ఆదుకోవడమే ఫౌండేషన్ లక్ష్యం అని నిర్విజ్ఞ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోల్లగిరి ముకేష్ అన్నారు. మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన రదం మని కుమార్ బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతూ ఇటీవల అనారోగ్యం కారణంగా శస్త్రచికిత్స (సర్జరీ) చేయించుకుని ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నాడు.విషయం తెలుసుకున్న ఆయన ఆ విద్యార్థి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వారికి నిత్యావసర సరుకులను ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షిం చారు.చదువుకునే పిల్లలు ఆరోగ్య సమస్యల వల్ల ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ సాయం అందించినట్లు పేర్కొన్నారు.సామాజిక బాధ్యతతో ఆర్థిక సహాయం అందజేసిన ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రాకేష్, ట్రెజరర్ జగదీశ్, సభ్యులు గాదె రాజు, బొడ్డుపల్లి రాజు,వార్డు సభ్యులు బోల్లగిరి ఉపేదర్, మహేందర్ గాదె శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక?సుపత్రిలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి,వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధం గా డాక్టర్లు, సిబ్బందిచూసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలను అందించాలని డాక్టర్లకుసూచించారు. ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు రోగులను పరిశీలిస్తూ ఉండాలని, అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించి,వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు.అనంతరం రోగు లకు అందించే ఆహార నాణ్యతను పరిశీలించి,స్వయంగా భోజనం చేయడం జరిగింది.వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చింతల గణపతికి నివాళులర్పించిన పైళ్ల



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందినసింగల్ విండో మాజీ డైరెక్టర్ చింతల గణపతి అనారోగ్యంతో బుధవారం మరణిం చారు.విషయం తెలిసిన వెంటనే భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గురువారం చింతల గణపతి పార్దివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పిం చారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితోపాటు బిఆర?స్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ చింతల నాగలక్ష్మి లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ జిల్కపల్లి లక్ష్మీనారాయణ,వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ అరిగె సుదర్శన్,సిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ సంకూరి నాగరాజు, బాల్ రెడ్డి,ఒగ్గు పాండు, పల్లె యా దిరెడ్డి, గ్రామశాఖఅధ్యక్షులు నకిర్త బాలరాజు,బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు పొట్నగారి జగన్,టంగుటూరి గణేష్, సీనియర్ నాయకులు సోము రమేష్ కురుమ, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి,డబికార్ రాజేశ్వర్,చింతల రఘుపతి పాల్గొన్నారు.

## ఓవర్ లోడ్‌తో ట్రాక్టర్లు రోడ్లపైకి రావద్దు

**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:**

ప్రజల అవసరాల ,రవాణా నిమిత్తం ప్రభుత్వం ఎంతో ఖర్చుతో ఏర్పాటు చేసిన రోడ్లను దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపై కి రావడం వల్ల రహదారులు డ్యామేజ్ అవుతున్నాయి అని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. దీనిపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి అని అన్నారు. రోడ్లను తవ్వి వదిలేయడం వల్ల వాహన దారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని. వ్యవసాయ పనులు ఇతర అవసరాల దృష్ట్యా ఎవరైనా రోడ్లను తవ్వితే సంబం ధిత శాఖ వారికి సమాచారం ఇవ్వాలని. దమ్ముచక్రాల లతో ట్రాక్టర్లు రోడ్లపైకి వస్తే రోడ్లు ధ్వంసం అవుతాయని, ప్రమాదాల జరుగుతాయని ఎస్పీ అన్నారు. రైతులు, ట్రాక్టర్ యజమానులు దీనిని గమనించాలని దమ్ము చక్రాలతో ట్రాక్టర్ల ను రోడ్లపై తొలవద్దుఅని ఎస్పీ కోరారు. ఈనిభంధనలుఅతిక్రమిస్తే రూ.5000 వేల వరకు జరిమానా విధిస్తామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపినారు.

## మునుగోడు మండల ఫంక్షన్ హాల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవం

**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండల పరిధిలోని మునుగోడు మండల ఫంక్షన్ హాల్స్ అసోసియేషన్ నూతన కమిటీనీ గురువార మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.మునుగోడు మునుగోడు మండల ఫంక్షన్ హాల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం.డి రఫీక్, ఉపాధ్యక్షుడిగా చిలువేరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మొగుదాల నాగ రాజు, సంయుక్త కార్యదర్శిగా శ్రవణ్, కోశాధికారిగా సిలువేరు శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ముత్యాలు, శ్రీను, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. కొత్త కమిటీ ఆధ్వర్యం లో అసోసియేషన్ మరింత బలోపేతం కావాలని సభ్యులు ఆకాంక్షించారు.

